


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 77 | ఆదివారం 16 ఆగష్టు 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## ప్రతి హృదయం వందేమాతరం నినాదంతో మార్మోగుతోంది: ప్రధాని మోదీ



దేశంలోని ప్రతి హృదయం వందేమాతరం నినాదంతో మార్మోగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. 80వ భారత స్వాతంత్ర్య వేడుకల నేపథ్యం లో శనివారం ఉదయం ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆయన ఎగురవేశారు.అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురుతోందన్నారు. ఎందరో వీరుల బలిదానాల ఫలితమే స్వాతంత్ర్యం అని వివరించారు. తొలిసారిగా ఎర్రకోట వద్ద వందేమాతరం గీతాన్ని ఆలపించామని అన్నారు.

2

## భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది: పుతిన్

- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత్‌కు శుభాకాంక్షలు
- భారత్-రష్యా బంధం మరింత బలపడుతుందని వ్యాఖ్య
- ఐఎస్ఎస్ నుంచి రష్యా వ్యోమగాముల శుభాకాంక్షలు



2

## వికాసం నుంచి వైభవం వైపు ఏపీ: సీఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం



2

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు మువ్వన్నెల జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. రాష్ట్రాన్ని వికాసం నుంచి వైభవం వైపు, సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనకు ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు సంకల్పం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. "భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

## తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం

- గోల్కొండలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఆయుధం లేకుండా అహింసతో స్వాతంత్ర్యం సాధించామని వ్యాఖ్య
- దెబ్బతిన్న వ్యవస్థలను32 నెలల్లో గాడిలో పెట్టామని ప్రకటన
- తెలంగాణ తలసరి ఆదాయం దేశం కంటే 91 శాతం అధికమని వెల్లడి
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం వ్యాఖ్య
- బలమైన ప్రజాస్వామిక భారత్ నిర్మాణానికి పిలుపు

2



## మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి

- విజయవాడలో 80వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని తమ విధానమని మరోసారి స్పష్టీకరణ
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి

2



## 'ఆయన చెప్పింది నిజమే'.. రాజగోపాల్ రెడ్డికి కేటీఆర్ మద్దతు!



2

- అవినీతి పై రాజగోపాల్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- రూ.5 లక్షల ఇంటికి 500 నిబంధనలంటూ మండిపాటు
- భారీ దోపిడీ జరుగుతోందని ఆరోపణ
- రాజగోపాల్ మాటలతో ఏకీభవిస్తున్నానన్న కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం పై కేటీఆర్ విమర్శలు

## ప్రాణం ఉన్నంతవరకు బీఆర్ఎస్‌తో కలవను



2

- షోకాజు నోటీసు లేకుండానే పార్టీ నుంచి పంపించారని ఆవేదన
- రాబోయే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా
- బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడతామని ప్రకటన
- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదని జోస్యం

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
ఆదివారం 16 ఆగష్టు 2026

## ప్రతి హృదయం వందేమాతరం నినాదంతో మార్మోగుతోంది: ప్రధాని మోదీ

తొలిసారిగా ఎర్రకోట వద్ద వందేమాతరం గీతాన్ని ఆలపించామని అన్నారు. దేశం కొత్త ఉత్సాహంతో ముందుకెళ్తోందని పేర్కొన్నారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా ఎదుగుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. సంకల్పం దృఢంగా ఉంటే కఠిన సవాళ్లను సునాయాసంగా ఎదుర్కోవచ్చునని ప్రధాని మోదీ తెలిపారు. సంకల్పం, కలలు ఉన్నతంగా ఉంటే.. సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. ప్రపంచమంతా భారత్‌వైపు చూస్తోందన్నారు. శౌచాలయాలు 4 రెట్ల వేగంతో నిర్మించామని గుర్తు చేశారు. పేదలకు ఇళ్లు 3 రెట్ల వేగంతో నిర్మించామని తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా మెట్రోరైళ్ల సదుపాయాలు పెంచామని వివరించారు. ఆత్మనిర్భర భారత్ సాధనే మన లక్ష్యమని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఆత్మ విశ్వాసం పెంచుకోవడంతోపాటు స్వయం సమృద్ధి సాధించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. వోకల్ ఫర్ లోకల్ నినాదంతో ముందుకెళ్తున్నామని అన్నారు. పలు ప్రాంతాల్లో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి విపత్తుల వల్ల ప్రభావితమైన కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలుస్తుందని అన్నారు. డిజిటల్ ప్రపంచంలో ఎలక్ట్రానిక్ వస్తువుల్లో చిప్ ప్రాముఖ్యత పెరిగిందని వివరించారు. సెమీకండక్టర్ల రంగంలో స్వావలంబన దిశగా కీలక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మూడు ప్రధాన సెమీకండక్టర్ ప్లాంట్లు కార్యకలాపాలు చేపట్టాయని గుర్తు చేశారు. ఏడెనిమిదేళ్లలో దాదాపు 8 సెమీకండక్టర్ ప్లాంట్లు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ప్రధాని మోదీ తెలిపారు. 200 గిగావాట్ల అణుఇంధనం ఉత్పత్తి మన లక్ష్యమన్నారు. అలాగే ఐదు అణు రియాక్టర్ల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోని 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందిస్న?న్నామని చెప్పారు. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ లైన్ ద్వారా వంట గ్యాస్ అందిస్తున్నామని వివరించారు. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం అని నొక్కి చెప్పారు. దేశాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. 12 ఏళ్లలో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు. రైల్వే కోచ్, మొబైల్ ఫోన్ల తయారీ పెరిగిందని వివరించారు. డిజిటల్ ట్రాన్సాక్షన్స్ 100 రెట్లు పెరిగాయని గుర్తు చేశారు. ప్రతీ పని అనేక రెట్ల వేగంతో జరుగుతున్నాయని పేర్కొన్నారు. రైల్వే ఎలక్ట్రిఫికేషన్‌ను 30 నుంచి వందశాతానికి పెంచామన్నారు. తాజాగా తొలి హైడ్రోజన్ రైలును కూడా ప్రారంభించామని వివరించారు. అనేక చట్టాలను మార్చాని తెలిపారు. కరోనా మహమ్మారి ప్రపంచాన్నే ముంచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా నుంచి బయటపడగానే యుద్ధాలు ముంచేశాయని పేర్కొన్నారు. ముందు ఉక్రెయిన్ యుద్ధం.. ఇప్పుడు ఇరాన్ యుద్ధం అని వివరించారు. యుద్ధాలు వస్తే ఇంధనం, ఎరువులు దొరకవని కొందరు భయపెట్టారని.. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలకు లోటు రానివ్వలేదని చెప్పారు. సంక్షోభం వస్తుందని ముందే ఊహించి.. ముందస్తు ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. యూరియా, డీఏపీ ధరలు పెరిగినా.. ఇక్కడ సబ్సిడీకి ఇస్తున్నామని పేర్కొన్నారు. భారత్‌లో స్థిరమైన ప్రభుత్వం ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. 2014 తర్వాత 40 దేశాలతో ట్రేడ్ అగ్రిమెంట్‌లు చేశామని గుర్తు చేశారు. మన టెక్స్‌టైల్, ఫార్మా, మత్స్య సంపద మనల్ని రక్షిస్తోందని చెప్పారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నారు. భారత్ నుంచి రక్షణ రంగ ఎగుమతులు పెరగాలని ఆకాంక్షించారు. గత 12 ఏళ్లలో రక్షణ రంగ ఉత్పత్తి 4 రెట్లు పెరిగిందన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తి 5 రెట్లు పెరిగిందని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ తయారీ 7 రెట్లు, మొబైల్ ఫోన్ల ఉత్పత్తి 33 రెట్లు పెరిగిందని వివరించారు. భారత్ 6జీ టెక్నాలజీని ప్రపంచమంతా తీసుకెళ్లాలని తెలిపారు. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో భారత్ నుంచి 50 సంస్థలు ఉండాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

## భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది: పుతిన్

భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్, రష్యా మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు. భారత్ అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతాయనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి రష్యా వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికీనా, ఆంద్రే ఫెద్యాయెవ్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్-రష్యా అంతరిక్ష సహకారాన్ని వారు గుర్తుచేశారు. 1975లో ఆర్యభట ఉపగ్రహ ప్రయోగంతో మొదలైన సహకారం 1984లో రాకేశ్ శర్మ అంతరిక్షయాత్రతో మరింత బలపడిందని కికీనా చెప్పారు. ప్రస్తుతం గగన్‌యాన్ కోసం భారత వ్యోమగాములకు రష్యాలో శిక్షణ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్, రష్యా స్నేహం చిరకాలం కొనసాగాలని ఫెద్యాయెవ్ ఆకాంక్షించారు.

# తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం

గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. అహింసతోనూ విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ నిరూపించారని చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం జీవనానికి ఆధారమని, దానికి వెల కట్టలేమని గాంధీజీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించడంతో పాటు విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు పూర్తయ్యాయని సీఎం తెలిపారు. దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నామని చెప్పారు. తమ సంక్షేమ పథకాలను కేవలం ఆర్థిక లెక్కలతో చూడటం లేదని స్పష్టం చేశారు. సంక్షేమంలో మానవీయత ఉందని, పేదల పట్ల బాధ్యత ఉందని అన్నారు. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపనతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఓట్ల కోసం లేదా మొక్కుబడిగా సంక్షేమాన్ని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. 32 నెలల్లో ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం పెరగడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 91 శాతం అధికంగా ఉందని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నది తమ ప్రభుత్వ నమ్మకమని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని, శాంతి, సౌభ్రాతృత్వాలతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశాన్ని నిర్మించడమే సమరయోధులకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రతి పౌరుడికి సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అందేలా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్ఠతో, అంకితభావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# వికాసం నుంచి వైభవం వైపు ఏపీ: సీఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం

"భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. దశాబ్దాల పోరాటం, ఎందరో మహనీయుల త్యాగఫలమే మన స్వాతంత్ర్యం. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు కన్న కలలను సాకారం చేసి, 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలబెడదాం. ఈ దేశానికి మనమేం ఇవ్వగలమని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తు కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్, మనం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఐక్యంగా ఈ లక్ష్యాలను సాధిద్దాం" అని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

### గత పాలన విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా విధ్వంసానికి గురైందని, వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గత పాలకుల అహంకారం, అవినీతి, అరాచకాలతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యతను స్వీకరించాం. గత 26 నెలల్లో విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి స్థిరత్వం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే మా లక్ష్యం. ప్రజల మద్దతు, కూటమి ఐక్యత, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కొత్త ఊపిరి పోశాం" అని తెలిపారు. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి అన్ని అంశాల్లో కేంద్రం సహకరిస్తోందన్నారు. గత ప్రభుత్వ అప్పులను రీషెడ్యూల్ చేసి రూ.8,269 కోట్లు ఆదా చేశామని, రాష్ట్ర వృద్ధి రేటును 11.3 శాతానికి పెంచామని వివరించారు.

### పెట్టుబడుల వెల్లువ, ఉద్యోగాల కల్పన

పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపేందుకు 28 కొత్త పారిశ్రామిక విధానాలు తీసుకొచ్చామని సీఎం తెలిపారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం. ఇప్పటికే రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా, వాటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. తద్వారా 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, దాల్మియా సిమెంట్, హీరో, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి అనేక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయి. 36 రోజుల్లోనే ఆమ్కా డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులిచ్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను నిరూపించాం. యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలు భర్తీ చేశాం. ఇకపై ఏటా డీఎస్సీ ఉంటుంది. ఇప్పటికే 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం" అని సీఎం పేర్కొన్నారు.

# మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి

కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమష్టి కృషితో స్వర్ణాంధ్రను సాధించుకుందామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని మరోసారి స్పష్టం చేశారు. "ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. మనం అడ్రస్ లేని వాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి" అని ఆయన పునరుద్ఘాటించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం

విద్యా వ్యవస్థలో తాము చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయని మంత్రి లోకేశ్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని గర్వంగా ప్రకటించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్టూడెంట్ కిట్లు, డొక్కా సీతమ్మ గారి పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేకుండా చేశామని, పాఠ్యపుస్తకాలపై కానీ, పాఠశాలల వద్ద కానీ ఎక్కడా ముఖ్యమంత్రి లేదా తన ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. చరిత్రలో తొలిసారిగా, పదో తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫోటోలతో ప్రకటనలు ఇచ్చామని గుర్తుచేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించినట్లు వెల్లడించారు.

# ప్రాణం ఉన్నంతవరకు బీఆర్‌ఎస్‌తో కలవను: కల్వకుంట్ల కవిత

తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీతో భవిష్యత్తులో కలిసి పనిచేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఒక మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, "ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయను" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబ సభ్యులతో వ్యక్తిగత సంబంధాలు వేరని, రాజకీయాలు వేరని ఆమె తేల్చి చెప్పారు. అయితే, బీఆర్ఎస్ ను అధికారంలోకి రాకుండా చేయడం తమ సిద్ధాంతం కాదని కూడా అన్నారు. పార్టీ నుంచి తనను బహిష్కరించిన తీరుపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి షోకాజు నోటీసు ఇవ్వకుండానే తనను పార్టీ నుంచి పంపించేశారని, సస్పెన్షన్‌కు ఏడాది ముందు నుంచే తనను పక్కన పెట్టారని ఆరోపించారు. అయినప్పటికీ, నైతిక విలువలకు కట్టుబడి తానే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. తన తండ్రి కేసీఆర్‌ను తాను ఎన్నడూ ఎదిరించలేదని ఆమె పేర్కొన్నారు. తన నూతన పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వస్తామని కవిత ధీమా వ్యక్తం చేశారు. "మాది ఆర్ట్ మూవీ కాదు, కమర్షియల్ మూవీ. నేను గెలవకపోతే ఇంకెవరు గెలుస్తారో తెలియదు" అని వ్యాఖ్యానించారు. తన తండ్రి కేసీఆర్ తరహాలోనే తాను కూడా సరికొత్త చరిత్ర సృష్టిస్తానని ధీమాగా చెప్పారు. సామాజిక న్యాయం, లౌకికవాదమే తమ పార్టీ ప్రధాన ఎజెండా అని ఆమె వెల్లడించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ఢిల్లీ వేదికగా పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. ఇప్పటికే 100 రోజుల్లోనే 42 నియోజకవర్గాల్లో పార్టీ కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేశామని ఆమె వివరించారు.

## 'ఆయన చెప్పింది నిజమే'.. రాజగోపాల్ రెడ్డికి కేటీఆర్ మద్దతు!

అభివృద్ధి పేరుతో కొందరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకుంటున్నారని రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ అన్నారు. పేదలకు ఇల్లు కట్టు కోవడానికి రూ.5-6 లక్షలు ఇవ్వాలంటే ప్రభుత్వం 500 నిబంధనలు పెడుతోందని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. అదే సమయంలో పెద్ద మొత్తంలో దోపిడీ జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. రాజగోపాల్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పై నేరుగా విమర్శలు చేశారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారి పై పోరాడతానని హెచ్చరించారు. తన సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని అన్నారు. పేదల ఇళ్ల విషయంలో నిబంధనలు కఠినంగా పెడుతున్న ప్రభుత్వం భారీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యల పై కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న రాజగోపాల్ రెడ్డి మాటలు నిజమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలను సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారని చెప్పారు. తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోదీ రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని చెబుతున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. మరి అలాంటి ఆరోపణలు వస్తున్నప్పుడు చర్యలు ఎందుకు తీసు కోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఈడీ దాడులు జరిగినా ఆ తర్వాత ఎలాంటి చర్యలు కనిపించలేదన్నారు.

## నల్గొండ నా ఊపిరి.. అభివృద్ధే నా ధ్యేయం

నల్గొండ జిల్లాను అభివృద్ధి పథంలో పయనింపజేసి, తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నల్గొండ నేల చూపిన త్యాగం, ఆత్మగౌరవం స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీకలని అభివర్ణించారు. తన శ్వాస ఉన్నంత వరకు జిల్లా ప్రజల ఆశలు, ఆకాంక్షల కోసమే పనిచేస్తానని చెప్పారు. జిల్లాలో సాగు, తాగునీటి కష్టాలను శాశ్వతంగా తీర్చే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 5.35 లక్షల మంది రైతులకు రూ.715 కోట్ల రైతు భరోసా, 1.99 లక్షల మంది పింఛనుదారులకు రూ.51.28 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు.అలాగే 17,873 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి 4,360 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, 2.56 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. నల్గొండ పట్టణంలో 24 గంటల మంచినీటి సరఫరా లక్ష్యంతో రూ. 83 కోట్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడమే కాకుండా, పట్టణాభివృద్ధి కోసం మరో రూ.300 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు.

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# సంపాదకీయం

## జాతీయోద్యమ స్ఫూర్తి అజేయం



బ్రిటిష్ వలస పాలకుల నుంచి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం దశాబ్దాలపాటు సాగించిన జాతీయోద్యమం ఫలించి అప్పుడే ఎనభయ్యో ఏట అడుగుపెడుతున్నాం. మహోధృతంగా సాగిన జాతీయోద్యమంతోనూ, ఆ తర్వాత గత 79 ఏళ్ల మన దేశ ప్రగతి బాటతోను కాంగ్రెస్ పార్టీది పేగుబంధం. దీన్ని చాలా ముందుగా గ్రహించడం వల్లనే కావొచ్చు, దక్షిణాఫ్రికా నుంచి నౌకలో స్వదేశానికి పయనమై 1915 జనవరి 9న బొంబాయి రేవులో అడుగుపెట్టిన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ తన కార్యక్షేత్రానికి సరైన వేదిక ఏదో సులభంగానే ఆకళింపు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి పయనిస్తేనే ఈ దేశాన్ని వలస పాలకుల నుంచి రక్షించటం సాధ్యపడుతుందని గ్రహించారు. ఈ క్రమంలో ఆయన తనదైన అహింస, సత్యాగ్రహం వంటి మహోన్నత ఆదర్శాలను జాతీయోద్యమ చోదకశక్తులుగా మార్చి, మహాత్ముడై విశాల ప్రజారాశుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు.చరిత్ర పొడవునా ఎన్నో స్వాతంత్ర్యోద్యమాలు తారసపడతాయి. కొన్ని తుపాకులతో సాగాయి. మరికొన్ని సైన్యాలతో ముందుకెళ్లాయి. కొన్నిచోట్ల అంతర్యుద్ధాలు, మరికొన్నిచోట్ల నెత్తుటి విప్లవాలు తప్పలేదు. కానీ మన స్వాతంత్ర్య పోరాటం విలక్షణమైనది. కర్కశులైన బ్రిటిష్ పాలకులను ఓడించటం ఒక్కటే దాని ప్రత్యేకత కాదు. బానిసత్వంలో మగ్గుతున్న ప్రజలు క్రమేపీ తమ స్వీయశక్తిని గ్రహిస్తూ తోటివారిని సమీకరించటం; రాజకీయ సంస్థను బలోపేతం చేసుకోవడం; త్యాగాలకు సిద్ధపడటం; అన్నిటికీ మించి సత్యాగ్రహం, అహింస అనే రెండు అసాధారణ నైతిక శక్తుల్ని ఆవహింపజేసుకోవటం... చిరస్మరణీయాలు. అందుకే ఆగస్టు 15 ఒక సాధారణ జాతీయ సెలవుదినం కాదు. మానవాళి చరిత్రలోనే అసాధారణ, అపురూప ప్రయోగం సాకారమైన ఉత్సవం.పశుబలాన్ని చాటే వలసపాలకుల్ని అనుకరించటంకాక, వారికి వ్యతిరేకంగా కోట్లాది మందిని సమీకరించటంలోనే మన శక్తిసామర్థ్యాలు ఇమిడి ఉంటాయని గాంధీ మహాత్ముడు గుర్తించాడు. తర్వాత నిత్యావసర వస్తువైన ఉప్పు ప్రతిఘటనకు ప్రతీకగా మారింది. ఖద్దరు ఆత్మగౌరవానికి చిహ్నమైంది. విదేశీ వస్త్ర బహిష్కరణ వలసపాలకులకు సవాలైంది. జైలుకెళ్లడం సిగ్గుపడే విషయంగా కాక, గర్వపడే సందర్భమైంది. జాతీయోద్యమం న్యాయవాదులకూ, మేధావులకూ, రాజకీయ నాయకులకు మాత్రమే పరిమితం కాలేదు. అది రైతునూ, శ్రామికుణ్ణి, విద్యార్థిని, దుకాణదారును, సగటు గృహిణిని స్పృశించింది.

అన్ని వర్గాల్లోనూ చైతన్యాన్ని రగిల్చి, జాతీయ భావనా స్ఫూర్తిని పెంపొందింపజేసింది భారత జాతీయ కాంగ్రెస్. అందుకే కాంగ్రెస్ అసాధారణ తోడ్పాటును గుర్తించకుండా దేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర లిఖించటం అసాధ్యం. దశాబ్దాలుగా ఈ దేశ పౌరుల ఆశలనూ, ఆకాంక్షలనూ చర్చిస్తూ, వాటిని వ్యక్తీకరిస్తున్న ఏకైక జాతీయ వేదిక కాంగ్రెస్. గాంధీ మహాత్ముడి నాయకత్వంలో అది సకలజనుల సంస్థగా రూపుదిద్దుకుంది. సహాయ నిరాకరణోద్యమం, పౌర ఉల్లంఘనోద్యమం, క్విట్ ఇండియా ఉద్యమరూపాలు పై నుంచి వచ్చిన రాజకీయ కార్యక్రమాలు కాదు. అసంఖ్యాక ప్రజలు వెల్లువలా పాల్గొన్న మహోద్యమాలు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తొమ్మిది సార్లు జైలుకు వెళ్లాల్సివచ్చింది. 1942 ఆగస్టులో జరిగిన బొంబాయి ఏఐసీసీ సదస్సులో క్విట్ ఇండియా తీర్మానాన్ని ప్రతిపాదించింది ఆయనే. అహింస వంటి నైతిక శక్తికి మహాత్ముడు ప్రాతినిధ్యం వహిస్తే, పండిట్ నెహ్రూ జాతీయోద్యమానికి ఆధునికతనూ, అంతర్జాతీయ దృక్పథాన్నీ అద్దారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రజానీకాన్ని సంఘటితపరచి ముందుకు ఉరికించడంలో ప్రధానపాత్ర పోషించారు. ఇక సుభాస్‌చంద్రబోస్ ఈ ఉద్యమానికి సమరశీలతను తీసుకొచ్చి ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఏ) ద్వారా వేలాదిమందిలో స్ఫూర్తి నింపారు. యువతరం సాహసానికీ, వారి త్యాగానికీ భగత్‌సింగ్ శాశ్వత చిహ్నమయ్యారు. సరోజినీనాయుడు, మౌలానా అబుల్ కలాం ఆజాద్, రాజేంద్రప్రసాద్, ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్, అరుణ అసఫాలీ, రాజగోపాలాచారి వంటి ఉద్దండులెందరో ఈ ఉద్యమానికి వన్నె తెచ్చారు. స్వాతంత్ర్య సాధన ఒక లక్ష్యమైతే, అసంఖ్యాక నిరుపేదలతో, అనేక భాషలు, భిన్న సంస్కృతులు ఉన్న దేశాన్ని ఏకం చేయటం, సహనశీల సమాజంగా తీర్చిదిద్దటం మరో సవాలు. సరిగ్గా ఈ దశలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పాత్ర అత్యంత కీలకం. రాజ్యాంగ ముసాయిదా రూపొందించి రాజ్యాంగ నిర్ణాయక సభ ముందుంచి, అందరినీ ఒప్పించి మెప్పించి ఆమోదముద్ర వేయించటం అసాధారణమైనది. గణతంత్ర రూపకల్పనలో సామాజిక అసమానతల్ని రూపుమాపటం, వ్యక్తిస్వేచ్ఛను నెలకొల్పటం, రాజ్యాంగ రక్షణలు కల్పించటం తదితరాలపై డాక్టర్ అంబేద్కర్ అందరిలో లోతైన అవగాహన కల్పించారు.

# వికసిత భారతమే మన గమ్యం




నేడు స్వతంత్ర భారతదేశం 80వ పడిలో అడుగుపెడుతోంది. అనేక వైరుధ్యాలకు నెలవైన భారతదేశం ఎక్కువ కాలం మనుగడ సాగించదన్న వాదనలను పటాపంచలు చేస్తూ, భిన్నత్వంలో ఏకత్వానికి ఆదర్శంగా నిలిచాం. ఆకలి కేకల నుంచి ఆహార భద్రత వైపు పయనించాం. అప్పుల కోసం ఆరాటపడే దేశం నుంచి ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదిగాం. వెనుకబడిన దేశం నుంచి ప్రపంచ వేదికపై ప్రభావం చూపుతున్న దేశంగా రూపాంతరం చెందాం. ఈ ప్రగతి ప్రస్థానంలో ఎన్నో చిరస్మరణీయ విజయాలు భారత కీర్తి కిరీటంలో చేరాయి. ఈ నిర్మాణాత్మక ప్రస్థానాన్ని గర్వంగా చాటుకోవాల్సిన వేళ.. విధ్వంస రాజకీయాల ఛాయలు ఆందోళన కలిగిస్తున్నాయి. అధికార యావలో పడి కొన్ని రాజకీయ పార్టీలు, వాటికి వంత పాడే శక్తులు దేశ నిర్మాణం కంటే విధ్వంసానికే ప్రాధాన్యమివ్వడం ఆవేదన కలిగిస్తోంది.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రాధాన్యతను విస్మరించలేం. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడం, తప్పులను ఎత్తిచూపడం, ప్రజా సమస్యలపై పోరాడటం ప్రతిపక్షం బాధ్యత. పార్లమెంటులో చర్చకు పట్టుబట్టడం, ప్రభుత్వాన్ని జవాబుదారీగా నిలబెట్టడం ప్రతిపక్షానికి ఉన్న ప్రజాస్వామ్య హక్కు. ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ తన ఈ బాధ్యతలను, హక్కులను గుర్తించడం లేదు. పార్లమెంటు పనితీరును అడ్డుకోవడమే అజెండాగా పనిచేస్తోంది. నిర్మాణాత్మక చర్చలకు ఆస్కారం కల్పించకుండా నిరసనలకు, ఆందోళనలకు పార్లమెంటును వేదికగా మార్చుతోంది. ఇటీవలి పరిణామాలను గమనిస్తే కాంగ్రెస్ రాజకీయ వ్యూహంలో ఒక రకమైన 'విఘాతం కలిగించే మనస్తత్వం' కనిపిస్తోంది.పార్లమెంటులో ఏదైనా అంశంపై చర్చ జరగాలని ప్రతిపక్షం పట్టుబట్టడం ప్రజాస్వామ్యంలో సహజం. కానీ ప్రభుత్వం చర్చకు సిద్ధమని చెబుతున్నా నిరసనలు కొనసాగిస్తే ఏమనుకోవాలి? ప్రభుత్వం సమాధానం చెప్పాలంటే సభ నడవాలి కదా! నినాదాలు, నిరసనలు, వాకౌట్లతో సభ సజావుగా నడవకుండా అంతరాయం కలిగిస్తే ప్రభుత్వం ఎలా చర్చను కొనసాగిస్తుంది? ప్రతిపక్షం వాదన ప్రజలకు తెలియాలన్నా పార్లమెంటు నడవాలి కదా! కాంగ్రెస్, ఇండీ కూటమి పార్లమెంటుకు అంతరాయం కలిగించడమే లక్ష్యంగా, సభను అడ్డుకోవడమే ధ్యేయంగా పెట్టుకుంటున్నాయి. ఇది ముమ్మాటికి రాజ్యాంగకర్తలను అవమానించడమే. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనూ విద్యార్థుల ఆందోళనకు సంబంధించిన అంశంపై చర్చ జరపాలని తొలుత కాంగ్రెస్ పట్టుబట్టింది, చర్చకు సిద్ధమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ వెంటనే స్వరం మార్చి, జంతర్ మంతర్ ఆందోళనకారులపై జరిగిన లాఠీచార్జికి ప్రధానమంత్రి క్షమాపణలు చెప్పాలంటూ కొత్త పల్లవి అందుకుంది.

యూపీఏ-2 హయాంలో అధికార పక్షమైన కాంగ్రెస్ నాటి విపక్షం గొంతు ఎలా నొక్కిందో తెలియడానికి 2010 శీతాకాల సమావేశాలను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. రూ.1.76 లక్షల కోట్ల కుంభకోణమైన 2జీ స్పెక్ట్రమ్ కేటాయింపుల్లో అవినీతిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు జరపాలని బీజేపీ డిమాండ్ చేస్తే, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. చివరకు సుప్రీంకోర్టు భారీ స్థాయిలో అవినీతి జరిగిందంటూ ఆ కేటాయింపులను రద్దు చేసి, పారదర్శకంగా మళ్లీ వేలం వేయాలని ఆదేశించిందంటే బీజేపీ డిమాండ్ ఎంత సహేతుకమో అర్థమవుతుంది. ఆ సెషన్‌లో లోక్‌సభలో మొత్తం సమయంలో 6శాతం, రాజ్యసభలో 2శాతం మాత్రమే సద్వినియోగం అయ్యింది. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షం డిమాండ్లను పట్టించుకోని కాంగ్రెస్.. ఇప్పుడు మాత్రం పార్లమెంటరీ సంప్రదాయాలు, చర్చలు అంటూ గురివింద నీతులు వల్లిస్తోంది.

పార్లమెంటులోనే కాదు, బయటా కాంగ్రెస్ ధోరణి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఇటీవలి జంతర్ మంతర్ నీట్ ఆందోళనల సమయంలోనూ కాంగ్రెస్ "విఘాతం కలిగించే మనస్తత్వం" స్పష్టంగా బయటపడింది. నీట్ పరీక్ష లీకేజీపై విద్యార్థుల ఆవేదన అర్థం చేసుకోదగినదే! వారి ఆందోళనను తప్పుబట్టలేం. కానీ, విద్యార్థుల ముసుగులో కొన్ని సంఘ వ్యతిరేక శక్తులు, విచ్ఛిన్నకర శక్తులు ఆ ఆందోళనల్లో ప్రవేశించాయి. కాంగ్రెస్ ఆ అరాచక శక్తులను ఉసిగొల్పిందనడం సబబుగా ఉంటుందేమో. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలన్న ఉద్దేశంతో ప్రజల మధ్య విద్వేషాలు తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నం దేశ సమగ్రతకే ప్రమాదం. ఇలాంటి చర్యలను ఈసడించుకుంటూ జంతర్ మంతర్ నిరసనల్లో పాల్గొన్న కొందరు విద్యార్థులు సైతం ఆందోళన వీడారు. ఇవి తమ నిరసన వెనక ఉన్న అసలైన ఉద్దేశాన్ని తప్పుదోవ పట్టిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం మాత్రం విద్యార్థుల ఆందోళనలను అర్థం చేసుకొని సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించింది.

ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో చేసిన ప్రసంగాన్ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్య మార్గాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత శాసనోల్లంఘన, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం వంటి రాజ్యాంగేతర పద్ధతులను ఆశ్రయించడం అరాచకానికి దారి తీస్తుందంటూ 'గ్రామర్ ఆఫ్ అనార్కీ'"గా అభివర్ణించారు. నిరసన తెలపడాన్ని ఎవరూ తప్పుబట్టరు. కానీ, ఆ నిరసన రాజ్యాంగబద్ధంగా ఉండాలి, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసేలా ఉండాలి. కాంగ్రెస్ తీరు అందుకు విరుద్ధంగా ఉండడమే ఇక్కడ ఆందోళనకరం. అంతేకాక సుప్రీంకోర్టు, కేంద్ర ఎన్నికల కమిషన్, పార్లమెంటు, ప్రధానమంత్రి కార్యాలయం తదితర వ్యవస్థల విశ్వసనీయతపైనే సందేహాలు తలెత్తేలా వ్యవహరిస్తోంది.

కాంగ్రెస్‌లో గూడుకట్టుకున్న నిరాశ నిస్పృహలకు వారు ఉపయోగిస్తున్న భాష కూడా ఉదాహరణ. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పట్ల, ఆయన మాతృమూర్తి పట్ల కాంగ్రెస్ నాయకుల అభ్యంతరకర అసభ్య పద ప్రయోగం వారి పతనానికి పరాకాష్ఠ. వ్యక్తిగత అవమానానికి, నిర్మాణాత్మక విమర్శకు మధ్య తేడా ఉంటుంది. ప్రజలు కేవలం ప్రభుత్వ పనితీరునే కాదు.. ప్రతిపక్షం వ్యవహారశైలినీ గమనిస్తారు.

2014 నుంచి భారతదేశం అభివృద్ధి దిశగా వేగంగా పరిగెడుతోంది. సంక్షేమంలో సరికొత్త ప్రమాణాలు సృష్టిస్తోంది. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అంతరిక్షంలో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిస్తోంది. అంతర్జాతీయ దౌత్యంలో కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రపంచమంతటా భారత ప్రతిష్ఠ పెరిగింది. ఇటువంటి తరుణంలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అయ్యే నాటికి, అంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలన్న సంకల్పంతో నిర్విరామంగా కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మద్దతుగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అధికార పక్షమైనా, ప్రతిపక్షమైనా.. రాజకీయ ప్రయోజనాల కంటే ముందుగా దేశ ప్రయోజనాన్ని, రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య సంస్థల గౌరవాన్ని నిలబెట్టాలి. బ్రిటిష్ వలస పాలన నుంచి భారతావని విముక్తి కోసం పోరాడిన సమరయోధుల స్ఫూర్తితో వికసిత భారత నిర్మాణానికి సమస్త భారతీయులం సమైక్యంగా పునరంకితం అవుదాం!

# రైల్వే రాయితీని పునరుద్ధరించాలి

మన దేశంలో సీనియర్ సిటిజన్ల సంఖ్య సుమారు 17 కోట్లు. వీరిలో చాలామంది పుణ్య క్షేత్రాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు తరచూ రైలు ప్రయాణాలు చేస్తుంటారు. సీనియర్ సిటిజన్స్ సహా ఇతర కేటగిరీల వారికి ఇచ్చే టికెట్ల చార్జీలపై రాయితీని కోవిడ్ సమయంలో కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. ప్రస్తుతం దేశంలో మళ్లీ సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి. రైల్వే శాఖకు భారీగానే ఆదాయం వస్తున్నది. కరోనాకు ముందు వివిధ వర్గాల ప్రయాణికులకు రైల్వే ఇచ్చిన టికెట్ రాయితీల వల్ల సంస్థకు ఏటా సుమారు రూ.1,600 కోట్ల ఆదాయభారం ఉండేది. 2026--27లో రైల్వే మూలధన వ్యయానికి రూ.2,93,030 కోట్లు కేటాయించారు. కాబట్టి సీనియర్ సిటిజన్స్, పాత్రికేయులు వంటి వారికి టికెట్ల రాయితీ ఇచ్చినా కూడా రైల్వే శాఖకు అదనంగా వచ్చే ఆర్థిక సమస్యలుండవు. కావున ఈ రాయితీలను పునరుద్ధరించడంపై కేంద్రం దృష్టి పెట్టాలి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెయిల్, సూపర్‌ఫాస్ట్ రైళ్లలో నిత్యం అనేకమంది సాధారణ బోగీల్లో ప్రయాణిస్తుంటారు. జనరల్ బోగీలు తక్కువగా ఉండడంతో వాటిలో కిక్కిరిసిపోయి



ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే శాఖ సాధారణ బోగీల సంఖ్యను పెంచడం ద్వారా వారు ప్రశాంతంగా ప్రయాణించడానికి అవకాశం ఉంటుంది.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
ఆదివారం 16 ఆగష్టు 2026

# ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో.. ఉత్తమ ప్రజాసేవకు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్‌కు 'ఉత్తమ పురస్కారం





-రాష్ట్ర న్యాయశాఖ మంత్రి జిల్లా ఎస్పీ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు ప్రశంస పత్రం అందజేత

-పోలీస్ శాఖలో ప్రజలకు ఉన్నత సేవలు అందించాలని డీఎస్పీ ని అభినందించిన ప్రముఖులు

ఆత్మకూరు,ఆగష్టు 15 వార్త సాక్ష్యం

దేశంలో పండగల జరుపుకునే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ శాఖలో ప్రజలకు అందించిన ఉత్తమ సేవా అధికారులకు జిల్లా కేంద్రంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సేవకు విశేష కృషి చేసిన ఆత్మకూరు డిఎస్పీ ఆర్. రామాంజి నాయక్ 'ఉత్తమ అవార్డును అందు కున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వేదికపై రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ చేతుల మీదుగా ఆయన ఈ ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు అనంతరం డిఎస్పీ రామాంజి నాయక్ మాట్లాడుతూ "డివిజన్ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. తెలుపుతూ ప్రజలకు మేము అందించిన పోలీస్ సేవలను గుర్తించి, రాష్ట్ర మంత్రివర్యులు మరియు జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రం అందుకోవటం ఎంతో అభినందదాయకమని కొనియాడారు ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. భవిష్యత్తులోనూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, శాంతిభద్రతల పరిరక్షణలో మెరుగైన సేవలు అందిస్తాం" అని పేర్కొన్నారు. రాబోయే భావితరాలను పోలీస్ శాఖలో ప్రజలకు ఎన్నో సేవలు అందించి మంచి అధికారిగా గుర్తింపు రావాలన్నదే తమ ఆశయమని తెలియజేశారు డిఎస్పి కి ఉత్తమ పురస్కారం అవార్డు రావడంతో ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో పలువురు పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అభిమానులు, శ్రేయోభిలాషులు డిఎస్పీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు నాకు అవార్డు అందించిన జిల్లా అధికారులకు రాష్ట్ర మంత్రివర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ తరఫున డీఎస్పీ రామాంజి నాయక్ తెలియజేశారు

# ఆత్మకూరు పురపాలక సంఘం లో... ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





-మువ్వవెన్నెల జాతీయ జెండాకు గౌరవ వందనం

-దేశానికి ఎందరో మహానుభావులు చేసిన త్యాగఫలమే స్వసంత్రం

-రిజర్వేషన్ల సద్వినియోగం చేసుకోవడంలో ముందు ఉండాలి

-ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట శివ పురపాలక సంఘం కమిషనర్ ఎ.బేబీ

ఆత్మకూరు ఆగష్టు 15 వార్త సాక్ష్యం

దేశానికి ఎందరో మహానుభావులు చేసిన త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం దేశానికే గర్వ కారణమని ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకట శివ, మున్సిపల్ కమిషనర్ ఏ.బేబీ,అన్నారు శనివారం పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు అనంతరం జాతీయగీతంతో దేశభక్తిని చాటుకున్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం మహనీ యులు ప్రముఖులు మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవ వేడుకలని తెలియజేశారు ఈ వేడుకల్లో.. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఓబులేసు, షాహిర్, ఆర్ ఐ మద్దిలేటి, సచివాలయ ఉద్యోగులు ఏఎన్ఎంలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో... ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





-మువ్వవెన్నెల జాతీయ జెండాకు గౌరవ వందనం

-దేశానికి ఎందరో మహానుభావులు చేసిన త్యాగఫలమే స్వసంత్రం

-ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి

ఆత్మకూరు ఆగష్టు 15 వార్త సాక్ష్యం

ఎందరో మహానుభావులు దేశం కోసం చేసిన త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం దేశానికే గర్వ కారణమని ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి అన్నారు శనివారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు అనంతరం జాతీయగీతంతో దేశభక్తిని చాటుకున్నారు ఈ సందర్భంగా అర్బన్ సీఐ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీస్ శాఖ సమాజానికి సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవ వేడుకలని తెలియజేశారు ఈ వేడుకల్లో.. ఆత్మకూరు ఎస్సైలు వెంకట నారాయణ రెడ్డి, రఘు గౌడు, ఏఎస్ఐలు శంకర్ రెడ్డి, కృష్ణుడు, హెడ్ కానిస్టేబుల్, చంద్రశేఖర్, రంగస్వామి, వేణుగోపాల్, హోంగార్డుల ఎస్సై, చక్రపాణి యాదవ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఆత్మకూరు డీఎస్పీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

-మువ్వవెన్నెల జాతీయ జెండాకు గౌరవ వందనం

-దేశానికి ఎందరో మహానుభావులు చేసిన త్యాగఫలమే స్వసంత్రం

-ఆత్మకూరు డివిజనల్ అధికారి ఆర్. రామాంజి నాయక్







ఆత్మకూరు ఆగష్టు 15 వార్త సాక్ష్యం

దేశానికి ఎందరో మహానుభావులు చేసిన త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం దేశానికే గర్వ కారణమని ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామాంజి నాయక్ అన్నారు శనివారం పట్టణంలోని డి.ఎస్.పి కార్యాలయంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు అనంతరం జాతీయగీతంతో దేశభక్తిని చాటుకున్నారు ఈ సందర్భంగా డీఎస్పీ ఆర్. రామంజి నాయక్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో పోలీస్ శాఖ సమాజానికి సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవ వేడుకలని తెలియజేశారు ఈ వేడుకల్లో.. ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, అర్బన్ సీఐ మహేశ్వర్ రెడ్డి,ఎస్సైలు వెంకట నారాయణ రెడ్డి, రఘు గౌడు, ఏఎస్ఐలు శంకర్ రెడ్డి, కృష్ణుడు, హెడ్ కానిస్టేబుల్, చంద్రశేఖర్, రంగస్వామి, వేణుగోపాల్, హోంగార్డుల ఎస్సై, చక్రపాణి యాదవ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ది ఆత్మకూరు షరఫ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

-అసోసియేషన్ అధ్యక్షులు ఎం. ఎ. రషీద్

ఆత్మకూరు ఆగష్టు 15 వార్త సాక్ష్యం



లది ఆత్మకూరు మార్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని శ్రీరామ నగర్ కాలనీలో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు ముందుగా అసోసియేషన్ అధ్యక్షులు యమ్. ఏ. రషీద్ ముఖ్య అతిథిగా ఫాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు యమ్. ఏ. రషీద్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలం వలన మనకు స్వాతంత్రశీ లభించింది అని స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకున్నారూ. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు , ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 15 వార్త సాక్ష్యం



బయ్యారం క్రాస్ రోడ్డులోని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో

మాట్లాడుతూదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి ఉప అధ్యక్షులు, జిల్లా నాయకులు సర్పంచులు ఉప సర్పంచ్లు మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులుపాల్గొన్నారు.

వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
ఆదివారం 16 ఆగష్టు 2026

## పట్టణంలో పరిషత్ పాఠశాల లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





ఆత్మకూరు ఆగస్టు 15 వార్త సాక్ష్యం

శనివారం పట్టణంలో ని కప్పలకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకి నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్ లు అందజేశారు 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఇలాంటి స్వాతంత్ర సమరయోధుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిబి మల్లీశ్వరి . రమాదేవి తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి తిమోతి. విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

-భారతదేశ సంస్కృతిక కార్యక్రమాలతో స్వతంత్ర దినోత్సవ వేడుకలు
-దేశభక్తిని చాటుకునే విధంగా నరేంద్ర మోడీ పరిపాలన
-దేశం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ ముందుకు వెళ్దాం
-బిజెపి పార్టీ శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జ్ జాతీయ కార్యవర్గ సభ్యులు మోమిన్ షబానా







ఆత్మకూరు ఆగస్టు 15 వార్త సాక్ష్యం

బిజెపి పార్టీ శ్రీశైలం నియోజకవర్గం ప్రధాన కార్యాలయంలో శనివారం పట్టణంలోని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు శ్రీశైలం నియోజకవర్గం ఇశీన్చార్జి మోమిన్ షబానా ఆధ్వర్యంలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా దేశభక్తిని చాటుకునే విధంగా విద్యార్థులతో జాతీయ గీతం ఆలపించి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవం వందనం చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జి మోమిన్ షబానా మాట్లాడుతూ దేశం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించి ఆ మహానుభావుల త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవ వేడుకలని అన్నారు బిజెపి పార్టీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో దేశభక్తిని చాటుకునే విధంగా నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేసే విధంగా అన్ని విధాలుగా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకున్న సందర్భంగా బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు అభిమానులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు దరి చేరని స్వాతంత్ర్య ఫలాలు- కెవిపిఎస్



కొత్తపల్లి ఆగస్టు 15 వార్త సాక్షం

దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న స్వాతంత్ర ఫలాలు నేటికీ దళితులకు చేరడం లేదని వాటిని సాధించేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని కెవిపిఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు వి. యేసురత్నం జిల్లా నాయకులు ఎన్. సంపత్ పాతకోట. భాస్కర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. స్వాములు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని సింగరాజు పల్లి, నంది కుంట గ్రామాల్లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కెవిపిఎస్ ) ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి దేశానికి స్వాతంత్రం సాధించేందుకు ఎందరో మహానీయులు త్యాగాలు చేసిన ఫలితంగా 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్రం సాధించుకున్నాం అన్నారు. స్వాతంత్ర్య అనంతరం దేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, ఉపాధి అవకాశాలు సమానంగా ఉండాలని భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్నాం. 80 సంవత్సరాలు పూర్తయిన నేటికీ దళితులకు సమాన అవకాశాలు దక్కలేదు అని అన్నారు. నేటికీ అంటరానితనం, నిరుద్యోగం, ఉపాధి లేక, రైతు ఆత్మహత్యలు, కొనసాగుతున్నాయి అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, అమెరికా సామ్రాజ్యవాదానికి కీలుబొమ్మగా మారి రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు ఉద్యోగుల హక్కులను కాల రాస్తుందన్నారు. దళిత కాలనీలలో నేటికీ విద్యుత్తు, మంచినీళ్లు, రోడ్లు, డ్రైనేజీ కాలువలు తదితర మౌలిక సదుపాయాలు లేవు అన్నారు. క్రైస్తవుల అనే పేరుతో దళితుల రిజర్వేషన్లను ధ్వంసం చేస్తూ సామాజిక న్యాయానికి పాలకులు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. అందుకే కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సామాజిక శంఖారావం పేరుతో స్వాతంత్ర ఫలాలు సాధన కోసం సామాజిక న్యాయం కోసం నిర్వహించే పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమతం రామకృష్ణ, స్వాములు, లక్ష్మణ్, వజ్రమ్మ, శ్రీదేవి, దేవకుమార్, మార్కు, జయరాజు, రవి, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి ఉచిత ఆటో సర్వీస్ కు శ్రీకారం

-ఉచిత ఆటో సర్వీస్ ఏర్పాటు చేసిన యువకుడికి అభినందనలు....ఎస్సై జయశేఖర్



కొత్తపల్లి ఆగస్టు 15వార్త సాక్షం

మారుమూల ప్రాంతంలోని అత్యవసరంలో ఉన్నవారికి ఉచిత ఆటో సర్వీస్ కు శ్రీకారం చుట్టిన యువకుడు ఎం ఎం జి అబ్దుల్లా యూట్యూబర్ కు స్థానిక ఎస్సై జయ శేఖర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం మండలంలోని ముసలిమడుగు గ్రామ ప్రజలకు గ్రామ యువకుడు ఎం ఎం జి అబ్దుల్లా యూట్యూబర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆటో సర్వీసును ఎస్సై, గ్రామ పెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మారుమూల ప్రాంతంలోని ఓ యువకుడు తాను పుట్టిన గ్రామానికి సేవ చేయాలన్న ఆలోచనతో ఉచిత ఆటో సర్వీస్ ఏర్పాటుపై అభినందనీయమన్నారు. గ్రామంలో కుల మతాలకతీతంగా ఎవరికైనా సరే అత్యవసర వైద్య సమయాల్లో రవాణా సదుపాయం లేక ఎవరూ ఇబ్బంది పడకూడదనే మంచి ఉద్దేశ్యంతో ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. మన గ్రామం మన ఆరోగ్యం మన బాధ్యత అన్న సంకల్పంతో ముందుకు వచ్చి గ్రామస్తులకు సేవ చేయాలన్న ఆలోచన మంచిదన్నారు. అనంతరం ఎం ఎం జి అబ్దుల్లా యూట్యూబర్ మాట్లాడుతూ గ్రామంలోని గర్భిణీ మహిళలు, గుండెపోటు తో బాధపడే వారికి, పాము కాటు గురైన వారికి, పురుగుల మందు తాగిన వారు, పలు ప్రమాదాలకు గురైన వారికి గ్రామంలోని మూడు ఆటోలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయన్నారు. ఎవరికి ఆపద వచ్చిన అత్యవసర పరిస్థితి అయినా తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. తాను పుట్టి పెరిగిన గ్రామానికి సేవ చేయడమే లక్ష్యంగా ఉన్నానన్నారు. పేద విద్యార్థుల విద్యకు ప్రోత్సహించేందుకు తాను ముందుంటానన్నారు. గ్రామ పెద్దలు యువకులు అందరూ తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# నంద్యాలలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నంద్యాల ఆగస్టు 15 వార్త సాక్ష్యం

రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రధాన కార్యాలయం, నంద్యాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు సౌదాగర్ కాసిం మియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి స్వాతంత్ర్య స్ఫూర్తి, ప్రజా హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, రాయలసీమ అభివృద్ధి వంటి అంశాలపై విశదీకరించారు. భారతదేశం ఎంతో మంది త్యాగధనుల పోరాట ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని నేటి రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తి అనేది కేవలం ఒక వేడుకకే పరిమితం కాకుండా, ప్రజల హక్కుల సాధనకు, సమాన అభివృద్ధికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు మార్గదర్శకంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాల స్ఫూర్తి ప్రతి ఒక్కరి హృదయం నుండి ప్రారంభమై సమాజ మార్పుకు దోహదపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమితి కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, పట్నం రాముడు, ఎం.సి. కొండారెడ్డి, కొమ్మ శ్రీహరి, కృష్ణమోహన్, అసదుల్లా మియా, వెంకటేశ్వర నాయుడు, మురళి, మెహబూబ్ బాషా, రాఘవేంద్ర, సదాశివరెడ్డి, ఫర్వేజ్ తదితరులు స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర, ప్రస్తుత సామాజిక-రాజకీయ పరిస్థితులు, స్వాతంత్ర్య విలువలను సంరక్షించుకోవాల్సిన అవసరంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమైన ఈ వేడుకల్లో స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణనిచ్చిన "వందేమాతరం" మరియు జాతీయ గీతం "జనగణమన" ఆలపించారు. ఈ సందర్భంగా రాయలసీమ సాగునీటి అభివృద్ధి, కృష్ణా జలాల సంరక్షణ, రైతాంగ రక్షణ అంశాలను ప్రతిబింబిస్తూ సమితి రూపొందించిన ప్రత్యేక గీతం "శ్రీశైలం నీరే... రాయలసీమ ప్రాణం" విడుదల చేశారు. ఈ గీతం కార్యక్రమానికి హాజరైన వారందరినీ



ఆకట్టుకుని, జల సంరక్షణపై సమాజంలో చైతన్యం పెంపొందించే సందేశాన్ని అందించింది.

# పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చైతన్య కు 10వేలు నగదు బహుమతి

-పాములపాడు ఎస్సై పి.తిరుపాలు
-పోలీస్ స్టేషన్లో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు





పాములపాడు ఆగస్టు 15 వార్త సాక్ష్యం

మండల కేంద్రమైన పాములపాడులోని, ఎస్సీ బాలికల వసతి గృహంలో గడివేముల మండలంలోని, బిలకలగూడూరు గ్రామానికి చెందిన మాధవరం చైతన్య 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 555 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సై పి.తిరుపాలు 10వేల రూపాయల నగదు బహుమతిని పంపిణీ చేశారు 80 వ స్వతంత్ర వేడుకలను శనివారం పోలీస్ స్టేషన్లో పురస్కరించుకొని చదువుకున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందించే విధంగా ఎస్సై తిరుపాలు ముందుకు వచ్చారు పాములపాడు మండలం సబ్ ఇన్స్పెక్టర్ పి.తిరుపాలు మాట్లాడుతూ ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు గతంలో నగదు బహుమతినీ నేను ప్రధానం చేస్తానని ప్రకటించడం జరిగిందన్నారు. నేను చెప్పిన మాట ప్రకారం ఇప్పుడు గడివేముల మండలంలోని, బిలకలగూడూరు గ్రామానికి చెందిన మాధవరం చైతన్య కి ఈ రోజు 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హాస్టల్ వార్డెన్ డి.అనిత విజయ కుమారి సమక్షంలో 10వేల రూపాయలు నగదు బహుమతి ప్రధానం చేయడం జరిగిందని అన్నారు పేదవిద్యార్థుల చదువు కోసం ప్రతి ఒక్కరు చేయూత ను అందించి, వారి భవిష్యత్ కు పునాదిరాళ్లు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు షేక్షావలి, ఎం.వి.రమణ, తదితరులు పాల్గొన్నారు

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



## ప్రజల్లో శక్తి టీమ్ పై అవగాహన కల్పించిన ఉత్తమ ఏఎస్ఐ షేక్ నూర్ మహమ్మద్ కు ఉత్తమ పురస్కారం

-రాష్ట్ర మంత్రి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అవార్డు అందజేత
-పోలీస్ శాఖలో మహిళల రక్షణ పై విస్తృతంగా ప్రచారం
-నా సేవకు గుర్తింపు అందించిన ఉన్నతాధికారులకు రాష్ట్రమంత్రికి ప్రత్యేక అభినందనలు

ఆత్మకూరు ఆగస్టు 15 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు, విద్యార్థినిల రక్షణకై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన శక్తి టీం అవగాహన కార్యక్రమం పై ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలవడంతో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జిల్లా ఎస్పీ, సునీల్ షోరాన్ చేతుల మీదుగా శనివారం నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన స్వతంత్ర వేడుకల్లో ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ షేక్ నూర్ మహమ్మద్ కు ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా పాములపాడు ఏఎస్ఐ నూర్ మహమ్మద్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఉత్తమ పురస్కారం అవార్డు రావడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు ముఖ్యంగా పోలీస్ శాఖలో ఉన్నత అధికారుల ఆదేశాలతో మహిళల రక్షణకై ఏర్పాటుచేసిన శక్తి యాప్ పై గ్రామీణ ప్రాంతాలు పట్టణాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమలు కల్పించడంతో ఈ అవకాశం రావడం మంచి శుభ పరిణామం అని తెలియజేశారు నాకు ఈ ఉత్తమ పురస్కారం అందించిన రాష్ట్రం మంత్రి జిల్లా ఎస్పీ కలెక్టర్ కు, ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామంజి నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



## స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుదాం

ఆత్మకూరు ఆగస్టు 15 వార్త సాక్ష్యం

స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుదాం అని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్ లు అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయం దగ్గర సీఐటీయు ఉపాధ్యక్షులు రణధీర్, ఎస్ పి జి పాలెం లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు పుల్లమ్మ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. ఈ సందర్భాల్లో దేశ స్వతంత్రం కోసం అనేకమంది వీరులు త్యాగం చేసి 200 సంవత్సరాల బ్రిటిష్ పాలకుల పరిపాలన నుంచి దేశ విముక్తి చేశారు. స్వతంత్రం కోసం గాంధీ నడిపించిన పోరాటం శాంతి అందరూ నేర్చుకోవాలన్నారు. గాంధీ కలలు కన్నా దేశం నిర్మించడం విద్యార్థులకు మాత్రమే సాధ్యం కాగలదు అందులో ప్రధానంగా డ్రగ్స్ నిర్మూలన రాష్ట్రంలో మహిళల రక్షణ అంశాల్లో మనం ముందుండి పని చేయాలి ప్రధానంగా చట్టాలను కాపాడాల్సిన బాధ్యత మనందరి మీద కూడా ఉందన్నారు. దేశం స్వతంత్ర పోరాటంలో నాయకులు కలలుగన్న సమాజం నిర్మాణం చేయాలంటే ప్రజలు కార్మికులు కర్షకులు, విద్యార్థులు యువతీ యువకులు మాత్రమే సాధించగలరని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు సద్దాం, రైతు సంఘం మండల కార్యదర్శి వీరన్న, నాయకులు అంబయ్య, పాల శివుడు, సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, గణపతి, రైట్ భాష, రఫీ, హుస్సేన్ భాష, నూర్ అహ్మద్, దరగయ్య, దళిత కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో- ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు





-దేశానికి ఎందరో మహానుభావులు చేసిన త్యాగఫలమే స్వసంత్రం
-రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకోవడంలో ముందు ఉండాలి
-బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహనీయుల పండుగ
-ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.వెంకట శివ

ఆత్మకూరు ఆగస్టు 15 వార్త సాక్ష్యం

దేశానికి ఎందరో మహానుభావులు చేసిన త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం దేశానికే గర్వ కారణమని ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకట శివ,అన్నారు శనివారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు అనంతరం జాతీయగీతంతో దేశభక్తిని చాటుకున్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం మహనీయులు చేసిన త్యాగాలపై మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన ఎందరో మహానుభావులు చేసిన త్యాగ ఫలితమే స్వతంత్ర దినోత్సవ వేడుకలను అని అన్నారు సమాజానికి సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియారు నేటి యువతరం దేశభక్తిని చాటుకునే విధంగా ముందుంటూ కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన యువతి యువకులు ఉపాధి అవకాశాలలో ముందుండాలని వివరించారు ఈ వేడుకల్లో రెవెన్యూ డివిజనల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నంద్యాల పట్టణంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన ఎన్జీవోలు

పాములపాడు ఆగస్టు 15 వార్త సాక్ష్యం

స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో ప్రజా మార్పు కోసం ఉద్యమిద్దాం అని సీనియర్ ఎన్జీవో డాక్టర్ బత్తుల సంజీవరాయుడు పిలుపునిచ్చారు.ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం నంద్యాల పట్టణంలోని, ఎన్జీవో కార్యాలయంలో "మార్పు రావాలి -- మార్పు కావాలి" అనే నినాదంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా డాక్టర్ బత్తుల సంజీవరాయుడు, సురేషు, బర్నవాసు, సుబ్బయ్య ,సుందర్రావు ,రాఘవేంద్ర, అరుణ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది దేశభక్తుల ప్రాణత్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నామని అన్నారు. బ్రిటిష్ పాలకుల చెరసాలలో ఎన్నో చిత్రహింసలు అనుభవిస్తూ, స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు. "స్వాతంత్ర్యం నా జన్మహక్కు" అనే నినాదంతో సాగిన స్వాతంత్ర్య పోరాటం ఫలితంగానే మన దేశానికి స్వేచ్ఛ లభించిందని, కుల, మత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడమే ఈ వేడుకల ప్రత్యేకత అని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడటంతో పాటు ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం "మార్పు రావాలి -- మార్పు కావాలి" అనే నినాదంతో సేవా సంస్థలు ప్రజల పక్షాన నిరంతరం కొనసాగిస్తుందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## ప్రగతి హైస్కూల్లో... ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

-విద్యార్థిని విద్యార్థులు చదువు నుంచే దేశభక్తి చాటుకోవాలి
-పాఠశాలలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో పండగలాగా జాతీయ వేడుకలు
-ప్రగతి హై స్కూల్ కరస్పాండెంట్ రాఘవ కృష్ణ, శకుంతల









ఆత్మకూరు ఆగస్టు 15 వార్త సాక్ష్యం

విద్యార్థులు చదువుతోపాటు దేశభక్తిని చాటుకునే విధంగా ముందుండాలని ప్రగతి హై స్కూల్ కరస్పాండెంట్ రాఘవ కృష్ణ, శకుంతల లు, అన్నారు శనివారం పట్టణంలోని ప్రగతి హైస్కూల్లో ఘనంగా 8వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ వేడుకల్లో ముందుగా పాఠశాల కరస్పాండెంట్ రాఘవకృష్ణ శకుంతల, జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు విద్యార్థుల చేత దేశభక్తి గీతాలను ఆలపించి విద్యార్థులచే వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో రాఘవ కృష్ణ, శకుంతల మాట్లాడుతూ, తల్లిదండ్రుల ఆశయాల కోసం విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతా శిఖరాలు చేరుకోవాలని తెలియజేశారు చదువులో క్రమశిక్షణ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని సూచించారు దేశం కోసం ఎంతోమంది అమరులు ప్రాణాలు కోల్పోయిన త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవ వేడుకలని తెలియజేశారు భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన పెద్ద ఎత్తున స్వతంత్ర దినోత్సవ వేడుకలను పండగలాగా జరుపుకోవడం దేశానికే గర్వకారణం అని కొనియాడారు వివిధ సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బుక్కులు, పెన్నులు, ప్రగతి హై స్కూల్ యాజమాన్యం తరపున పలు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫౌండేషన్ చేయూత

రెంటచింతల ఆగస్టు 15 వార్త సాక్ష్యం



రెంటచింతల మండల పరిధిలోని మల్లవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ సర్పంచ్ బాలయ్య, పాఠశాల చైర్మన్ జాను నాయక్, మదర్ ఫౌండేషన్ మల్లవరం అధ్యక్షులు జిల్లా బాబురావు, ఉపాధ్యక్షులు జిలుగు వీర రాఘవులు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మదర్ ఫౌండేషన్ మల్లవరం ఆధ్వర్యంలో ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పెన్నులు, స్కేల్స్, సీల్స్, మెడల్స్, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఉపాధ్యక్షులు జిలుగు వీర రాఘవులు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ, వారు చూపిన మార్గంలో విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఫౌండేషన్ అధ్యక్షులు జిల్లా బాబురావు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు .కార్యక్రమంలో ఎస్కే సైదా, డి. ఎర్రయ్య, ప్రిన్సిపాల్ అమల బాబు, ఎం. రత్నబాబు, ఏ. నాగరాజు, ఎస్కే ఫాతిమా, పి. రావళి, పి. ప్రియశ్రీ, జి. శ్రీలక్ష్మి, ఎం. లింగ నాయక్, డి. నరసింహారావు, ఏ. ప్రవాలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
ఆదివారం 16 ఆగష్టు 2026

# నంద్యాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



















**-పరేడ్ మైదానంలో వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు**

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**-నంద్యాల పరేడ్ మైదానంలో దేశభక్తి సందడి అలరించిన శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు**

నంద్యాల, ఆగస్టు 15 వార్త సాక్ష్యం

నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరేడ్ మైదానంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్రీయ సెల్యూట్ స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి పరేడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల ప్లాటూన్లు క్రమశిక్షణతో మార్చ్‌పాస్ట్ నిర్వహించాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా స్థాయి అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ జిల్లాభివృద్ధిపై సందేశమిస్తూ సూపర్‌సిక్స్ హామీల్లో అత్యంత కీలకమైన 'అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం' ద్వారా ఏడాదికి రూ.20వేలను అర్హులైన రైతులకు అందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా 2026-2027 ఆర్థిక సంవత్సరంలో నంద్యాల జిల్లాలో 2 లక్షల 6 వేల 52 మంది రైతుల ఖాతాల్లో 139 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. 2026 ఖరీఫ్ సీజన్ కు రూ.4,204 కోట్ల ఆర్థిక లక్ష్యానికి గాను ఇప్పటివరకు రూ.853 కోట్ల రూపాయల పంట రుణాలను 1,83,223 మంది రైతులకు అందించాం. తల్లికి వందనం పథకం కింద 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున జిల్లాలోని 2 లక్షల 75 వేల 394 మంది విద్యార్థుల తల్లుల మరియు సంరక్షకుల ఖాతాల్లో రూ.358 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు జిల్లాలో 3.51 కోట్ల మంది మహిళా ప్రయాణికులు, ట్రాన్స్ జెండర్లు మరియు 2.66 లక్షల మంది దివ్యాంగ ప్రయాణికులకు రూ.138 కోట్ల రూపాయల మేర లబ్ధి చేకూర్చామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 2 లక్షల 10 వేల 221 మందికి 91 కోట్ల 64 లక్షల రూపాయలను ప్రతినెల 1వ తేదీన ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నామన్నారు. మనమిత్ర-వాట్సాప్ గవర్నెన్స్ పేరుతో సుమారు 1000కు పైగా పౌరసేవలు వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. శ్రీశైలం జలాశయం నుంచి వచ్చే నీటిని సాగునీటికి కాకుండా కేవలం త్రాగునీటి అవసరాలకే వినియోగించాలని, వరి పంటకు బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేసారు.సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం మరియు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకాల ద్వారా రూ.12.45 కోట్ల వ్యయంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించి పండ్లు, కూరగాయలు, పూలు, సుగంధ ద్రవ్యాలు, ఔషధ మొక్కల సాగుకు రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. జలధార జలహారతి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చెరువులు, కాలువలు, నీటి వనరుల పునరుద్ధరణకు పెద్దపీట వేశాం. జిల్లాలోని 29 మండలాల్లో 2,103 పనులను చేపట్టి, 2044 పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో 'క్యాచ్ ది రైన్' ప్రచారం కింద నంద్యాల జిల్లాలో చేపట్టిన జల సంరక్షణ కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ప్రశంసించడం జిల్లా యంత్రాంగానికి గర్వకారణం మంత్రి తెలిపారుజల జీవన్ మిషన్ పథకం కింద శాశ్వత నీటి సరఫరా కోసం గ్రామీణ ప్రాంతాలలో 109 కోట్ల రూపాయలతో చేపట్టిన 419 పనులకు పరిపాలన ఆమోదం లభించగా ఇప్పటి వరకూ 197 పనులు పూర్తి అయ్యాయి. మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. మైనారిటీల సంక్షేమం, వారి సామాజిక--ఆర్థిక అభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. ఈ ఏడాది పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 5,076 మంది మైనారిటీ విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం కింద రూ.6.55 కోట్లను వారి తల్లుల ఖాతాల్లో జమ చేశామన్నారు. అలాగే, 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల కింద 31,675 మంది మైనారిటీ లబ్ధిదారులకు రూ.13.85 కోట్లను అందించి వారి ఆర్థిక భద్రతకు ప్రభుత్వం అండగా నిలిచాం. అలాగే 3,056 మందికి దీపం కనెక్షన్లను ఉచితంగా అందజేశాం.జిల్లాలో ఉన్న 7 నైపుణ్య శిక్షణా కేంద్రాల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులలో నైపు ణ్యాలు పెంచి జాబ్ మేళాల ద్వారా ఉపాధి ఉద్యోగ అవకా శాలు కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరుగు తోందన్నారు. ఇప్పటివరకూ 6 నియోజకవర్గాలలో 74 జాబ్ మేళాలు నిర్వహించి 7,139 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.జిల్లాలో ఇప్పటి వరకూ రూ.143 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 69,762 మందికి ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా వైద్య చికిత్సలు అందించడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రుల నుండి 102 తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాల ద్వారా 12,350 తల్లి బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చామన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా అభివృద్ధి పథంలో పయనిం చేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో 7 కోట్ల 55 లక్షల రూపాయల పెట్టుబడితో స్థాపించిన 42 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ద్వారా 307 మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలోని 5 లక్షల 49 వేల 122 మంది తెల్ల రేషన్ కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. దీపం-2 పథకం కింద ఇప్పటి వరకూ 4 లక్షల 4 వేల 670 మంది లబ్దిదారులకు 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణి చేయడం జరిగిందన్నారు. రూ.146 కోట్ల సబ్సిడీ మొత్తాన్ని గ్యాస్ వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసాం. వి.బి.జి రామ్.జి. పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 22 వేల 221 ఫారంపాండ్లు, 2,221 చెక్ డ్యాంలు, 202 పర్కులేషన్ ట్యాంకులను బలోపేతం చేయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం, భూగర్భ జలాల పునరుత్పత్తి గణనీయంగా పెరుగుతోందన్నారు.జిల్లాలో 293 గ్రామాల్లో రీ-సర్వే పూర్తికాగా, 230 గ్రామాలకు సంబంధించి 1,47,031 పట్టాదారు పాస్ పుస్తకాల్లో 1,35,560 పాస్ పుస్తకాల ముద్రణ పూర్తయిందని, మిగిలిన పాస్ పుస్తకాల ముద్రణను వేగవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లాలో 230.25 కి.మీ. జాతీయ రహదారి ప్రాజెక్టులకు భూములు కోల్పోయిన రైతులకు రూ.373.92 కోట్ల నష్టపరిహారం చెల్లించామన్నారు. ప్రస్తుతం ఉన్న ఆరు ప్రాజెక్టులకు అదనంగా ఎన్‌హెచ్ - 544డి కేటాయింపు జిల్లా అభివృద్ధికి మరింత ఊతమిస్తోందన్నారు. సోలార్ పవర్ సంస్థల అభివృద్ధికి అభివృద్ధికి 12,519 ఎకరాలు, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు 102 ఎకరాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్రాజెక్టులకు 317 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగిందన్నారు.అనంతరం శ్రీశైల దేవస్థానం, వ్యవసాయ, ఉద్యాన, డిఎంహెచ్వో, విద్యాశాఖ, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపాలిటీ, హౌసింగ్, వాటర్ రిసోర్సెస్, డ్వామా, డిఆర్డిఏ, డిపిఓ, కోఆపరేటివ్, ఐసిడిఎస్, ఏపీఎస్పీడీసీఎల్, ఇండియన్ రెడ్ క్రాస్, పర్యాటకం శక్తి టీం ఆర్టీవో తదితర శాఖలు ప్రదర్శించిన శకటాల ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనపరిచిన అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రశంసా పత్రాలను మంత్రి, కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా పంపిణీ చేశారు

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే స్వాతంత్ర్య స్ఫూర్తికి నిజమైన ప్రతిరూపం





**-ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజాసేవలో మరింత బాధ్యత ఉంది**

**-జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**

నంద్యాల, ఆగస్టు 15 వార్త సాక్ష్యం

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నంద్యాల కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి అధికార బదలాయింపు జరిగి, దేశం స్వాతంత్ర్యం పొందిన చారిత్రక దినం ఆగస్టు 15 అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, వారు దేశ స్వేచ్ఛ కోసం చేసిన పోరాటాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రజలు తమ అవసరాలు, సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రభుత్వంపై, ప్రభుత్వ ఉద్యోగులపై గణనీయంగా ఆధారపడుతున్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా, పారదర్శకంగా, సకాలంలో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉందన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు తమ వంతు బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే పరిమితం కాకుండా, మన బాధ్యతలను మననం చేసుకునే సందర్భంగా భావించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలో, సమాజంలో ఉన్న లోపాలను నిరంతరం అధిగమిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించగలగడమే స్వాతంత్ర్య స్ఫూర్తికి నిజమైన అర్థమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, సుపరిపాలన, పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేస్తూ జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి



చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు.

# వికసిత భారత్ కు యువతి ప్రధాన శక్తి

పిట్టలవానిపాలెం ఆగస్టు 15 వార్త సాక్ష్యం



స్వతంత్ర భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి అన్నారు. పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు మురళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌరవ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాపట్ల జిల్లా ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'వికసిత భారత్ కోసం యువశక్తి--2047' లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు యువత విద్య, శాస్త్ర సాంకేతిక, పరిశోధన రంగాల్లో మరింత ఆసక్తి కనబరచాలని సూచించారు. వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దాని విశిష్టతను, దేశభక్తి స్ఫూర్తిని డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి వివరించారు. దేశంలో పేదరిక నిర్మూలన, సాంఘిక అసమానతల తొలగింపు, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాన్ని ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలిపే బాధ్యతను యువత స్వీకరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా, యువ నేత నారా లోకేష్ నాయకత్వంలో స్వర్ణాంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా పయనిస్తోందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రజలు, యువత భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మాజీ మండల అధ్యక్షుడు జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కూటమి నాయకులు వెంకటపతి రాజు, సీనియర్ నాయకులు నారాయణ, సాంబమూర్తి రాజు, మండల మహిళా అధ్యక్షురాలు అమల, గ్రామ పార్టీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశభక్తితో విద్యార్థుల ర్యాలీ

మార్టూరు ఆగస్టు 15 వార్త సాక్ష్యం



దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు కలిసి 100 అడుగుల భారీ జాతీయ జెండాతో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ హైస్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో విద్యార్థులు భారీ త్రివర్ణ పతాకాన్ని చేతబూని దేశభక్తి నినాదాలతో ముందుకు సాగారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ ర్యాలీ ఆకట్టుకుంది. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. దేశం, ధర్మం కోసం ప్రతి ఒక్కరూ సమైక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# దేశంలో పండగలగా.. స్వతంత్ర దినోత్సవ వేడుకలు





**-బ్రిటిష్ పాలనను తరిమికొట్టి ప్రజలకు సుపరిపాలన అందించిన రోజే స్వతంత్ర దినోత్సవం**

**-పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు**

**-ఆత్మకూరు తహసీల్ధారు రత్న రాధిక**

ఆత్మకూరు ఆగస్టు 15 వార్త సాక్ష్యం

బ్రిటిష్ పాలనను తరిమికొట్టి దేశానికి ఎందరో త్యాగమూర్తులు అందించిన ప్రాణ త్యాగ ఫలితమే స్వతంత్ర దినోత్సవ వేడుకలని ఆత్మకూరు తహసిల్దార్ రత్న రాధిక అన్నారు శనివారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ముందుగా కరివేన గ్రామంలోని సచివాలయంలో తాసిల్దార్ రత్న రాధిక జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో తాసిల్దార్ జాతీయ జెండాకు గౌరవంగా వందనం చేశారు ముందుగా జాతీయ భక్తి గీతాలతో తోటి ఉద్యోగులు విద్యార్థులతో కలిసి పంద్రాగస్టు వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ దేశంలో పండగలాగ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం ప్రపంచ దేశాలకు గర్వకారణమని అన్నారు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టి దేశ ప్రజలకు సుపరిపాలన అందించాలని త్యాగమూర్తుల ఫలితమే స్వతంత్ర వేడుకలని కొనియాడారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఆంజనేయులు వీఆర్వోలు వీఆర్ఏలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## బాపట్ల జిల్లా కోర్టులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బాపట్ల, , ఆగస్టు 15 వార్త సాక్ష్యం



బాపట్ల జిల్లా కోర్టుల సముదాయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, భావితరాల భవిష్యత్ కోసం పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటిచెప్పేలా కోర్టు ఆవరణలో 100 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కె. మధుస్వామి, అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఎం. పవన్‌కుమార్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎం. కళ్యాణి, అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి. రేణుకలత, బాపట్ల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్, ఏజీపీ నల్లమోతు సుబ్బారావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీంద్రబాబు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. కోర్టు సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మహిళల రక్షణలో విశిష్ట సేవలు

బాపట్ల ఆగస్టు 15 వార్త సాక్ష్యం

మహిళల రక్షణ, భద్రతకు విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా పోలీస్ స్టేషన్, శక్తి టీమ్‌కు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అరుదైన గుర్తింపు లభించింది. మహిళల భద్రత కోసం నిరంతరం సమర్థవంతంగా సేవలందిస్తున్నందుకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావుకు పురస్కారం అందజేశారు. బాపట్ల జిల్లా మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ చేతుల మీదుగా సీఐ సుబ్బారావు అవార్డును స్వీకరించారు. మహిళలు, బాలికలపై జరిగే వేధింపులు, హింస, ఇతర సమస్యలపై మహిళా పోలీస్ స్టేషన్, శక్తి టీమ్ తక్షణమే స్పందిస్తూ వారికి అండగా నిలుస్తున్నాయి. మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. మహిళలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చేలా భరోసా కల్పిస్తూ, అవసరమైన సందర్భాల్లో కౌన్సెలింగ్, రక్షణ, చట్టపరమైన సహాయం అందించడంలో శక్తి టీమ్ కీలకపాత్ర పోషిస్తోంది. మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అందిస్తున్న సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఐ సుబ్బారావును పురస్కారంతో సత్కరించింది. ఈ పురస్కారం మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, శక్తి టీమ్ సభ్యుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని అధికారులు తెలిపారు. మహిళల రక్షణ, భద్రత కోసం భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ఈ అవార్డు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.